క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



బీబీపేట: మండల కేంద్రంలోని భక్త మార్కండేయ ఆలయ ప్రాంగణంలో మంగళవారం జిల్లా పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను డివిజన్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు తుమ్మ మచ్చేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు తుమ్మ రాజేందర్, సంఘం సభ్యులు చందుపట్ల విఠల్, జమున, ఉషశ్రీ, సిద్ధిరాములు, పురుషోత్తం, రమేశ్, మహేందర్, బత్తిని జనార్దన్, రమేశ్, పెంటప్ప, విఠల్, భాస్కర్, సహదేవ్, నర్సింలు పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి



బీబీపేట: మండల కేంద్రంలో నాలుగు వరుసల రోడ్డుతో పాటు డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుతారి రమేష్, నాయకులు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని కలిసి వినతి పత్రం అందజేశారు. బీబీపేట నాలుగు జిల్లాలకు కూడలిగా ఉన్నందున రవాణా సైతం ఎక్కువగా ఉందని నాలుగు వరుసల రోడ్డు అవసరం కాబట్టి ఏర్పాటు చేయాలని కోరారు. అంతే కాకుండా బీబీపేట మండలంలోని పలు గ్రామాల లింకు రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని విన్నవించారు. కాంగ్రెస్ నాయకులు సలీం, రాకేష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ప్రపంచానికి స్ఫూర్తి వివేకానందుడు



రామారెడ్డి: నేటి తరం ప్రపంచానికి స్ఫూర్తి స్వామి వివేకానందుడిని నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో వక్తలు పేర్కొన్నారు. రామారెడ్డి జూనియర్ కాలేజీలో మంగళవారం స్వామి వివేకానంద 163వ జన్మతిథి వేడుకలు పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న రాఘవి, ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న షాగుప్తా బహుమతులు గెలుచుకున్నారు. నాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నవీన్ బహుమతులు అందజేశారు.

క్రీడాదుస్తుల పంపిణీ



పెద్దకొడప్‌గల్(జుక్కల్): కాటేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను కాస్లాబాద్ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సలీం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లప్ప పటేల్, మొగుల గౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

కన్నీటి వీడ్కోలు

భిక్కనూరు: పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, రిటైర్డు ఉపాధ్యాయుడు గోల్కొండ నర్సింహారెడ్డికి ప్రజలు, నేతలు, ఉపాధ్యాయులు కుటుంబీకులు మంగళవారం కన్నీటి వీడ్కోలు పలికారు. ఆయన కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. నర్సింహారెడ్డి అంత్యక్రియలు మండలంలోని అంతంపల్లి గ్రామంలో జరిగాయి. ఈ అంత్యక్రియలకు కామారెడ్డి, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, జిల్లాలకు చెందిన ఉపాధ్యాయులు భారీగా తరలి వచ్చారు. పార్టీల కతీతంగా నేతలు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

108 సిబ్బందికి నిత్యావసర వస్తువుల అందజేత



రాజంపేట: మండల కేంద్రానికి ఇటీవల 108 వాహనాన్ని ప్రభుత్వం కేటాయించింది. అందులో పని చేస్తున్న సిబ్బంది రాత్రనకా.. పగలనకా.. నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్న సేవలను గుర్తించి మండల కేంద్రానికి చెందిన ఎస్ఆర్ఐ బల్ల ఆంజనేయులు 108 సిబ్బందికి గురువారం కుర్చీలు, బకెట్లు, నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా 108 సిబ్బంది ఆంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు దివ్యాంగుల సహాయ ఉపకరణాల శిబిరం

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నేడు దివ్యాంగుల సహాయ ఉపకరణాల పంపిణీకి సంబంధించి శిబిరం నిర్వహించనున్నట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులు, చెవిటి వారికి సహాయ ఉపకరణాలను అందించటానికి శిబిరాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

గందరగోళంగా గ్రామసభలు

- పథకాల జాబితాలో పేర్లు లేకపోవడంతో ఆగ్రహం
- అధికారులతో వాగ్వాదానికి దిగిన ఆశావహులు
- పేర్లు లేని వారు మళ్లీ దరఖాస్తులు ఇవ్వాలని సూచిస్తున్న అధికారులు



బొమ్మన్‌దేవ్‌పల్లిలో అధికారులతో వాగ్వాదం పెట్టుకుంటున్న ప్రజలు

సాక్షి నెట్‌వర్క్ : జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు గందరగోళంగా మొదలయ్యాయి. మంగళవారం జరిగిన గ్రామ సభల్లో రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితాలను అధికారులు చదివి వినిపించారు. పేర్లు రాని వారు తమ పేర్లెందుకు జాబితాలో లేవని అధికారులను నిలదీశారు. ప్రజలు, రైతుల నుంచి నిలదీతలు, ఆగ్రహావేశాలు ఎదురవుతాయని భావించి గ్రామసభలు సజావుగా జరగడానికి కొన్ని చోట్ల అధికారులు, పోలీసుల సహకారం తీసుకున్నారు. రేషన్‌కార్డులు ఉంటేనే పథకాలకు అర్హులని ప్రభుత్వం చెప్పింది.. కార్డు లేకుంటే పథకాలు ఎలా ఇస్తారు.. అధికారులు సమాధానం చెప్పాలని గ్రామసభల్లో ప్రజలు ప్రశ్నించారు. జాబితాలో పేర్లురాని వారు దరఖాస్తులు పెట్టుకుంటే ప్రభుత్వానికి పంపిస్తామని, తమ చేతిలో ఏమీ లేదని గ్రామ సభల్లో అధికారులు పొంతనలేని సమాధానాలు చెప్పారు. కొన్ని చోట్ల అధికారులు స్పందించి అర్హత ఉండి పథకాల జాబితాలో పేర్లు రానివారు పథకాల కోసం నూతనంగా దరఖాస్తు చేసుకునేవిధంగా గ్రామ పంచాయతీ పరిధిలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని తెలపడంతో ఆశావహులు శాంతించారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు పంపిన జాబితాలో అర్హులు లేరని చెబుతూ కొన్ని చోట్ల గ్రామసభలను బహిష్కరించారు.

ప్రొటోకాల్ పాటించలేదని మున్సిపల్ వైస్ చైర్మన్ వాగ్వాదం

బాన్సువాడ : ప్రభుత్వం నిర్వహిస్తున్న వార్డు సభల్లో అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదని మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ అధికారులతో వాగ్వాదానికి దిగారు. పట్టణంలోని సంగమేశ్వర కాలనీలో మంగళవారం వార్డు సభను నిర్వహించారు. తన వార్డులో సభ నిర్వహిస్తున్న అధికారులు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని, సభలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో తన ఫొటో ఎందుకు పెట్టలేదని అధికారులను నిలదీశారు. వార్డు సభలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని తొలగించాలని పట్టుబట్టారు. అధికారులు సముదాయించడంతో అక్కడి నుంచి వైస్ చైర్మన్ వెళ్లిపోయారు.



లక్ష్మీనాయక్ తండాలో మాట్లాడుతున్న ఆర్డీవో



అన్నారం గ్రామ పంచాయతీ ముందు గుమిగుడిన జనాలు



దోమకొండ మండలం సీతారాంపల్లిలో గ్రామసభ



బస్వన్నపల్లిలో లబ్ధిదారుల వివరాలు చదివి వినిపిస్తున్న అధికారులు



దుర్కిలో ప్రజలను సముదాయిస్తున్న మండల ప్రత్యేక అధికారి దయానంద్

గ్రామసభలో నాయకుడి అత్యుత్సాహం

బిచ్కుంద(జుక్కల్): ఫత్లాపూర్‌లో మంగళవారం అధికారులు నిర్వహించిన గ్రామసభలో అదే గ్రామానికి చెందిన ఓ కాంగ్రెస్ నాయకుడు అధికారుల మన్ననలు పొందడానికి అత్యుత్సాహం ప్రదర్శించడంతో ప్రజలు, రైతులు సభలో నాయకుడిని నిలదీశారు. సమస్యలు అధికారులకు విన్నవించుకుంటే మధ్యలో ఎందుకు దూరుతున్నావు.. ప్రజల పక్షాన నిలబడకుండా అధికారులకు వంత పాడుతున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఫత్లాపూర్‌లో అధికారులను నిలదీస్తున్న ప్రజలు



రాజంపేటలో దరఖాస్తులను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారులు



కృష్ణాజీవాడిలో..



కోనాపూర్‌లో కౌంటర్లను ఏర్పాటు చేసి కొత్తగా దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



దేవునిపల్లిలో..



భిక్కనూరు గ్రామసభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంపై ప్రశ్నిస్తున్న కూలీలు



చిల్లర్గి గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ సభ



వెల్గనూర్‌లో ..



తాడ్వాయిలో .. ప్రత్యేక అధికారి రాజారాం



గౌరారం కలాన్‌లో..



శివారు రాంరెడ్డిపల్లిలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి అబ్బాగౌడ్



భవానిపేటలో.. ప్రత్యేకాధికారి సురేందర్

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

- గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి



రామేశ్వర్‌పల్లిలో పనులను ప్రారంభిస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి

భిక్కనూరు: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం రామేశ్వర్‌పల్లిలో రూ.10 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు చెప్పారు. ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు యత్నిస్తున్నారని, వారి మాటలను ప్రజలు నమ్మవద్దని కోరారు. కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు సూర్యకాంత్‌రెడ్డి, నేతలు తక్కళ్ల భాపురెడ్డి, వినోద్‌గౌడ్, రెడ్డిగారి రమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బల్బులు ఏర్పాటు చేయాలని వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న తిర్మల్ గౌడ్

దోమకొండ: భిక్కనూరు మండలంలోని బీటీఎస్ చౌరస్తా వద్ద దోమకొండ క్రాసింగ్ రోడ్డులో బల్బులు లేక చీకటిగా ఉందని, వెంటనే విద్యుత్ బల్బులు బిగించాలని మాజీ జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను కోరారు. మంగళవారం లింగుపల్లి గ్రామానికి వచ్చిన కలెక్టర్‌కు ఆయన వినతిపత్రం ఇచ్చారు. నేషనల్ హైవే నుంచి దోమకొండ వైపు వెళ్లే క్రాసింగ్ వద్ద విద్యుత్ బల్బులు లేకపోవడం వల్ల దోమకొండ, బీబీపేట మండలాలతో పాటు దుబ్బాక ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నేతలు అనంతరెడ్డి, సీతారాం మధు, ఆశబోయిన శ్రీనివాస్, నర్సింలు, ఏఎంసీ డైరెక్టర్ సాయిలు, మాజీ సర్పంచ్ సాయిలు, తదితరులున్నారు.

బల్దియాలో ప్రారంభమైన వార్డు సభలు

- సౌకర్యాలు, సమాచార లోపంపై చైర్‌పర్సన్ ఇందుప్రియ ఆగ్రహం
- అవగాహన లేక ప్రజల అయోమయం



కామారెడ్డి 2వ వార్డు (రామేశ్వరపల్లి) సభలో దరఖాస్తులు స్వీకరిస్తున్న చైర్‌పర్సన్, కమిషనర్

కామారెడ్డి టౌన్ : రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా పథకాలకు సంబంధించి ప్రజాపాలన వార్డు సభలు జిల్లా కేంద్రంలోని 13 వార్డులలో మంగళవారం ప్రారంభమయ్యాయి. 1 నుంచి 10 వార్డులు అలాగే 41,42,43 వార్డులలో మొదటి రోజు సభలను నిర్వహించారు. వార్డులో ప్రజలకు సమాచార లోపం కారణంగా అయోమయానికి గురయ్యారు. 43వ వార్డులో జరిగిన సభకు స్థానిక ప్రజల నుంచి స్పందన రాలేదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వార్డు అధికారులు ఖాళీగానే కూర్చోవాల్సి వచ్చింది. 2వ వార్డు రామేశ్వరపల్లిలో ప్రజలకు సమాచారం లేకపోవడం, సభ స్థలం వద్ద ఎలాంటి ఏర్పాట్లు లేకపోవడంతో వార్డు ప్రజలు కౌన్సిలర్ రవి, మున్సిపల్ కమిషనర్ సుజాత, అధికారులను నిలదీశారు. చైర్‌పర్సన్ ఇందుప్రియ సందర్శించి కమిషనర్ సుజాతపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తులు లేకపోవడంతో కార్యాలయం నుంచి తెప్పించారు. టేబుల్స్, కుర్చీలు లేకపోవడంతో అక్కడే నేలపై చైర్‌పర్సన్, కమిషనర్, అధికారులు కూర్చుని సభను నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

అర్హులందరికి పథకాలు అందిస్తాం

- ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు



మద్నూర్(జుక్కల్): అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పేర్కొన్నారు. డోంగ్లీ మండలంలోని దోతిలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. డోంగ్లీలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం లచ్చన్ పాఠశాలను పరిశీలించారు. గ్రామ పంచాయతీ గోడలపై అతికించిన రేషన్‌కార్డుల లిస్టును లబ్ధిదారులు తమ పేర్లు ఉన్నాయో లేదో చూసుకున్నారు. పేర్లు రాని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ విద్యార్థుల ఎంపిక



ఉత్తమ ప్రతిభ చూపిన మోడల్ స్కూల్ విద్యార్థులు

మద్నూర్(జుక్కల్): ఇంగ్లిష్ ఒలంపియాడ్, ఉపన్యాస పోటీలకు మండలంలోని మేనూర్‌లోని మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు మంగళవారం పాఠశాల ప్రిన్స్‌పాల్ నర్సాగౌడ్ తెలిపారు. మేనూర్ మోడల్ స్కూల్‌కి చెందిన నిషిత, సాయిశ్రీమంత్ ప్రతిభ చూపి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

జిల్లా స్థాయిలో మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ

సదాశివనగర్(ఎల్లారెడ్డి): సదాశివనగర్ మోడల్ స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న ఏ. సంజన జిల్లా స్థాయిలో నిర్వహించిన ఇంగ్లిష్ ఒలంపియాడ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సంజన జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపడంతో పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

తలమడ్ల ప్రాథమిక పాఠశాల పరిశీలన



రాజంపేట: తలమడ్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి పూర్ణచందర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ఇటీవల తలమడ్ల గ్రామ పరిసర ప్రాంతాలలో గల పౌల్ట్రీ ఫారంలో గుర్తించిన 26 మంది బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించారు. అనంతరం పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యతతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. హెచ్ఎంలు రమేష్, గంగామోహన్, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు లింగం, సాయిరెడ్డి పాల్గొన్నారు.



ఎల్లారెడ్డి మోడల్ స్కూల్..

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డిలోని మోడల్‌స్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని ఎంఈవో వెంకటేశం మంగళవారం పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ గాంధీ, ఉపాధ్యాయులు జహంగీర్, లక్ష్మణ్‌సింగ్ తదితరులున్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

భిక్కనూరు: తిప్పాపూర్ రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తిరుపరి భీంరెడ్డి, ఉపాధ్యక్షులుగా కుంట జనంరెడ్డి, నాగార్తి బాల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా ఏనుగు సురేందర్ రెడ్డి, కోశాధికారిగా వంగేటి ఆనంద్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పైడి నరేందర్, పడమటి రవి, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, రాజారాం నర్సారెడ్డి, వంగేటి నర్సారెడ్డిలు ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు భీంరెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం తరఫున వ్యవసాయాభివృద్ధికి శిక్షణ తరగతులను ఏర్పాటు చేయిస్తామన్నారు. అలాగే గ్రామాభివృద్ధికి తోడ్పాటును అందిస్తామన్నారు.



సంక్షిప్తం

విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఎల్లారెడ్డి: పట్టణంలోని జెడ్పీ బాలికల పాఠశాలలో చదువుతూ అనారోగ్యంతో మృతి చెందిన విద్యార్థిని భవాని కుటుంబానికి పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. భవాని మృతి చెందడంతో ఆమె అంత్యక్రియలకు గతంలో రూ.5 వేలు ఉపాధ్యాయులు అందించగా, మృతురాలి కుటుంబ సభ్యులకు ఇంటి షెడ్ నిర్మాణానికి ప్రస్తుతం రూ.5 వేలు అందించినట్లు ఎంఈవో వెంకటేశం తెలిపారు.

24న ప్రభుత్వ పథకాల సమావేశం

కామారెడ్డి అర్బన్: స్థానిక ఆర్యనగర్‌లోని ఆర్యసమాజ్ భవనంలో ఈ నెల 24న 34వ వార్డువాసులకు ప్రభుత్వ పథకాల గురించి సమావేశం ఉంటుందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఆకుల భరత్‌కుమార్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల కోసం ఆధార్‌కార్డు, ఫోటోలు, రైతు భరోసా కోసం పట్టాపాసుపుస్తకం, ఆధార్ కార్డుతో హాజరు కావాలన్నారు.

25న సన్నాహక సదస్సు విజయవంతం చేయాలి



కామారెడ్డి అర్బన్: కామారెడ్డిలో ఈనెల 25న ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ లక్ష డప్పులు–వెయ్యి గొంతుల సన్నాహక సదస్సుకు మాదిగలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మార్పీస్ రాష్ట్ర, జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం నాటి సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శంకర్, కార్యదర్శి పి.లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు ఆర్.బాగయ్యలు మాట్లాడారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే భారీ బహిరంగసభను విజయవంతం చేయడానికి అన్ని జిల్లాల్లో మాదిగ సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

మాచారెడ్డి: విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ సంస్థ సీసీ వంశీకృష్ణ సూచించారు. మంగళవారం పాల్వంచ మండలం ఇసాయిపేట, మాచారెడ్డి మండలం అక్కాపూర్ ఉన్నత పాఠశాలల్లో కౌమార దశపై 8, 9, 10 తరగతుల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పలు అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు దయానంద సరస్వతి, మంజుశ్రీ, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



క్విజ్ పోటీలో గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు